జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 12,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

# మైలారం రిజర్వాయర్ను పరిశీలించిన జిల్లా కలెక్టర్


**- వేసవిలో త్రాగునీరు, సాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి**
**- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**



**రాయపర్తి ,మార్చి 11, ప్రజా జ్యోతి :** వేసవిలో మండలంలోని గ్రామాల్లో ప్రజలకు త్రాగునీరు ,సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ రాయపర్తి మండలంలోని మైలారం,ఊకల్,గట్టికల్,మహబూబ్నగర్, జగన్నదపల్లి ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ కింద సాగు అవుతున్న పంటలను పరిశీలించారు. గ్రామాల్లో వేసవి కాలం దృష్ట్యా పంట పొలాలు మరియు త్రాగు నీటి పై మైలారం రిజర్వాయర్ ను పరిశిలించినారు. ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ మరియు పంచాయితీ రాజ్, ఇరిగేషన్ ,వ్యవసాయ శాఖ అధికారులు పాలకుర్తి ఈ . ఈ రమేష్ బాబు, వర్ధన్నపేట డిఇ కిరణ్ కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, ఏవో వీరభద్రం , ఆర్ ఐ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అరిగోస





**నెక్కొండ మార్చ్ 11 (ప్రజా జ్యోతి) :**
గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు మండల రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. వాగులు,వంకలు,ఏరులు నదులను తలపించాయి. చెరువులు, వంతెనలు, దారులు తెగిపోయి కకావికలమయ్యాయి. రైతులు ధ్వంసమైన పంటలు తొలగించి తిరిగి పంట సాగు చేశారు. అయినా రైతులకు గోసలు తప్పటం లేదు. వ్యవసాయ క్షేత్రాలకు దారి లేక అరిగోస పడుతున్నారు. ఎమ్మెల్యే చొరవతో యుద్ధ ప్రాతిపదికన రోడ్ల పునరుద్ధరణ జరిపాలి. నెక్కొండ మండల పరిధి రైతులు వరదలకు పంట పొలాలకు దారి తెగిపోయి నరకయాతన అనుభవిస్తున్నారు. దాదాపు 250 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. వరి పంటకు కోత మిషన్లు వెళ్లాలన్న, ధాన్యం ఇంటికి తీసుకురావాలన్న కష్టాలు, ఖర్చు తప్పడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, ఆ ప్రాంత రైతులకు శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పంట తరలింపుకు వేల ఖర్చు..**

రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వానాకాలం వరదలతో దారులు దెబ్బతిన్నాయి. నెలలు గడిచినా పంట పొలాల దారులు మరమ్మతులు జరగ లేదు. తాత్కాలిక రోడ్డు పనులు జరిపి వ్యవసాయ క్షేత్రాలకు రాకపోకలు జరుపుతున్నారు. ట్రాక్టర్లు, వరి కోత యంత్రాలు వెళ్ళుటకు వీలుగా లేకపోవడం సమస్యగా మారింది. సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న పంట పొలాలకు దారి సక్రమంగా లేకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుకుంటూ వెళ్ళవలసిన పరిస్థితి. దీంతో రవాణా ఖర్చులు అధికమవుతున్నాయి. దాదాపు 50 60 మంది రైతులలు వెళ్లే దారి వర్షాలకు డొంకగా మారిపోయింది. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న వర్షాకాలంలో మా పరిస్థితులు ఎలా ఉంటాయో అని రైతులు ఆందోళన చెందుతున్నారు వెంటనే సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే చొరవ తీసుకొని రోడ్డు ...

వివరాలు2లో..

# పూడికతీత మట్టి తరలింపు వేగంగా చేపట్టాలి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి :మార్చి 11,( ప్రజా జ్యోతి):**
భద్రకాళి చెరువు నుండి పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ ,హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద ,పి ప్రావీణ్య లు అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఎంత తరలించార నే వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకుని చెరువులో నుండి కట్ట వరకు చేపట్టిన ఫార్మేషన్ రోడ్డు పనులను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ తో పరిశీలించి భద్రకాళి చెరువులో పూడికతీత పనుల పురోగతి ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు . అనంతరం వారు మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు...

- 2లో..

# రైతులకు కొత్త పంట రుణాలను అందజేయాలి

**- రాష్ట్ర కో-ఆపరేటివ్ ఎపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్రావు**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి బీమార్చి 11 (ప్రజా జ్యోతి):**
2024 సంవత్సరం కింద రుణమాఫీ లబ్ది పొందిన రైతులకు త్వరితగతిన తిరిగి కొత్త పంట రుణాలను అందజేయాలని రాష్ట్ర కో-పరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో డిసిసిబి బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆధార్ లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు. అదేవిధంగా నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువులోపు సాధించాలని అన్నారు. ప్రతి నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మెన్స్ ,ఇంప్రూవ్ అవని..

- 2లో..

## వరంగల్ జిల్లా చైర్మన్ గా జీ.అశోక్ నియామకం



**సంగెం,మార్చి11(ప్రజాజ్యోతి):** వరంగల్ ఎన్ ఎచ్ ఆర్ సి జిల్లా చైర్మన్ గా గంగుల అశోక్ ను నియమిస్తూ బద్దిపడగా శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ రోజు నుండి వరంగల్ జిల్లా కమిటీ బాధ్యతలు పూర్తిగా అతని అధీనంలో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ తనకు ఈ పదవి రావడానికి సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవిలో మంచినీటి కొరత లేకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలి

### – ఎమ్మెల్యే మామిడాల అసోసిని రెడ్డి



**పాలకుర్తి మార్చి 11 (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోజనగామ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల గ్రామీణ నీటి సరఫరా అధికారులతో ఎమ్మెల్యే ఎస్ఎస్సి రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం మంగళ వారం నిర్వహించార. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో మంచినీటి కొరత లే కుండా ముందస్తుగా ప్రణా ళికలు రూపొందించాలని, ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా సమయానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండలాల్లో ఎక్కడైనా నీటి ఎద్దడిని అంచనా వేసి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విఆర్ఎస్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఇప్పటికే చేపట్టిన గ్రామీణ నీరు సరఫరా పథకాలను వేగంగా జాప్యం లేకుండా పూర్తిచేయాలని అన్నారు. పరిశుభ్రత నీటి నాణ్యత తో తాగునీరు ప్రజలకు నిరంతరం అందిస్తూ తనిఖీ చేయించాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి ఎదురయ్యే గ్రామాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, తక్షణ చర్యలు తీసుకునేలా నియంత్రణ విధానాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లాల నీటి సరఫరా శాఖ అధికారులు, ఇంజనీర్లు, గ్రామ సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పూడికతీత మట్టి తరలింపు వేగంగా చేపట్టాలి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి :మార్చి 11,( ప్రజా జ్యోతి):** భద్రకాళి చెరువు నుండి పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ ,హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద ,పి ప్రావీణ్య లు అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఎంత తరలించార నే వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకుని చెరువులో నుండి కట్ట వరకు చేపట్టిన ఫార్మేషన్ రోడ్డు పనులను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ తో పరిశీలించి భద్రకాళి చెరువులో పూడికతీత పనుల పురోగతి ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు .అనంతరం వారు మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు రూట్ మ్యాప్ ,వాహనాల రాకపోకలకు సంబంధించి వేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనులు మట్టి తరలించేందుకు ఇచ్చే వాహనాల కూపన్లను పరిశీలించి భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఎంత తరలించారు అనే వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు .అదేవిధంగా పూటికతీత మట్టిని నేటి నుండి (బుధవారం )నుండి ప్రారంభించాలని కోరారు .పూడికతీత మట్టి పనులు జరుగుతున్న ప్రాంతంలో విద్యుత్తు లైటులను ఏర్పాటు చేయాలని ,మట్టి తరలింపు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని ,పనులు సజావుగా సాగేటట్లు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్, డి ఈ హర్షవర్ధన్ ,కూడా పిఓ అజిత్ రెడ్డి ,ఈ ఈ భీమ్రావు, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ,ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అరిగోస



**నెక్కొండ మార్చ్ 11 (ప్రజా జ్యోతి) :** గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు మండల రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. వాగులు,వంకలు,ఏరులు నదులను తలపించాయి. చెరువులు, వంతెనలు, దారులు తెగిపోయి కకావికలమయ్యాయి. రైతులు ధ్వంసమైన పంటలు తొలగించి తిరిగి పంట సాగు చేశారు. అయినా రైతులకు గోసలు తప్పటం లేదు. వ్యవసాయ క్షేత్రాలకు దారి లేక అరిగోస పడుతున్నారు. ఎమ్మెల్యే చొరవతో యుద్ధ ప్రాతిపదికన రోడ్ల పునరుద్ధరణ జరిపాలి. నెక్కొండ మండల పరిధి రైతులు వరదలకు పంట పొలాలకు దారి తెగిపోయి నరకయాతన అనుభవిస్తున్నారు. దాదాపు 250 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. వరి పంటకు కోత మిషన్లు వెళ్లాలన్న, ధాన్యం ఇంటికి తీసుకురావాలన్న కష్టాలు, ఖర్చు తప్పడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, ఆ ప్రాంత రైతులకు శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పంట తరలింపుకు వేల ఖర్చు..**

రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వానాకాలం వరదలతో దారులు దెబ్బతిన్నాయి. నెలలు గడిచినా పంట పొలాల దారులు మరమ్మతులు జరగ లేదు. తాత్కాలిక రోడ్డు పనులు జరిపి వ్యవసాయ క్షేత్రాలకు రాకపోకలు జరుపుతున్నారు. ట్రాక్టర్లు, వరి కోత యంత్రాలు వెళుటకు వీలుగా లేకపోవడం సమస్యగా మారింది. సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న పంట పొలాలకు దారి సక్రమంగా లేకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుకుంటూ వెళ్ళవలసిన పరిస్థితి. దీంతో రవాణా ఖర్చులు అధికమవుతున్నాయి. దాదాపు 50 60 మంది రైతులలు వెళ్లే దారి వర్షాలకు డొంకగా మారిపోయింది. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న వర్షాకాలంలో మా పరిస్థితులు ఎలా ఉంటాయో అని రైతులు ఆందోళన చెందుతున్నారు వెంటనే సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే చొరవ తీసుకొని రోడ్డు వేయాలని రైతులు వేడుకున్నారు.

**పొలాలకు దారి వేయాలి**

పంట భూములకు వెళ్లేందుకు సక్రమంగా దారి లేదు. పంటలు తరలించడానికి, కోత యంత్రాలు వెళుటకు వీలు లేకపోవడం తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. యంత్రాలను తీసుకురావాలి అంటే ముందుగా కోసిన చేనుల నుంచి తిరిగి రావలసి వస్తుంది. దీంతో గంటల తరబడి సమయం,కష్టార్జితం కిరాయిలకు సరిపోతుంది. అధికారులు దారికి మరమ్మతులు జరిపి ఆదుకోవాలి.

**రైతు పేరు : కొమురయ్య**

**రైతుకు నష్టం..**రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇంటికి తెచ్చుకోలేని పరిస్థితి దాపరించింది. నెలల క్రితం వచ్చిన వరదలకు దారి కొట్టుకుపోయి ట్రాక్టర్లు వెళ్ళుటకు ఇబ్బందిగా మారింది. నాటి నుంచి ఏ ఒక్క అధికారి పరిశీలించలేదు. మరమ్మతులు చేయించలేదు. సమీప పొలాల పంటను కిలోమీటర్ల కొద్ది నుంచి తిరిగి వస్తున్నారు. దీంతో కిరాయి పది రెట్లు అధికమవుతుంది. అసలే వరదలకు పంటలు దెబ్బతిని,పెట్టుబడి అధికమై రైతులు అప్పుల పాలవుతున్నారు. దీనికి తోడు అధిక కిరాయిలు ఇచ్చుకోలేని పేద రైతులు పొలాల వద్ద దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని ఆర్థికంగా చితికి పోతున్నారు. రైతుల అవసరాలను దృష్ట్యా దారి మరమ్మతులు జరిపించాలి. **రైతు పేరు : శ్రీశైలం**

**నష్టపోతున్నాం.. ఆదుకోండి..**

పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోతున్నం. అరకోర పండించిన పంటను తెచ్చుటకు దారి సక్రమంగా లేకపోవడంతో అధిక మొత్తంలో కష్టార్జితం ఖర్చు పెట్టి వాహనాల ద్వారా పంట తరలింపు జరుపుతున్నాం. గ్రామానికి సమీపంలో ఉన్న పంట పొలాలకు వెళుటకు ఇబ్బందుల దృష్ట్యా ఎక్కడి నుంచో తిరిగి గ్రామానికి రావాల్సి వస్తుంది. దీంతో కిలోమీటర్లు ప్రయాణించాలి. సమయం వృధా, ఖర్చు అధికం అవుతుంది. రైతుల కన్నీటి బాధలు గుర్తించి డొంకదారి బాగు చేయాలి.

## రైతులకు కొత్త పంట రుణాలను అందజేయాలి

### - రాష్ట్ర కో-ఆపరేటివ్ ఎపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్రావు

హనుమకొండ జిల్లా ప్రతినిధి బీమార్చి 11 (ప్రజా జ్యోతి): 2024 సంవత్సరం కింద రుణమాఫీ లబ్ది పొందిన రైతులకు త్వరితగతిన తిరిగి కొత్త పంట రుణాలను అందజేయాలని రాష్ట్రకో-పరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో డిసిసిబి బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రకో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వా లీడ్ ఆధార్ లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు. అదేవిధంగా నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువులోపు సాధించాలని అన్నారు. ప్రతి నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మెన్స్ ,ఇంప్రూవ్ అవని ఎడల వారి పట్ల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓ ను ఆదేశించారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను లీగలుగా రికవరీ చేసి సంఘాలను పటిష్ట పరచాలని అన్నారు. ఈ నెల 31 లోపు ఐ ఆర్ ఏ సి నామ్స్ లోబడి నిర్ధారక రుణాలుగా వర్గీకరించబడిన మొండి బకాయిలను 2% కి మించకుండా రికవరీ చేయాలని ఆయా బ్యాంకు మేనేజర్లను ఆదేశించారు .ఎన్ పి ఏ 2% లోబడి టర్నోవర్ ను 2500 కోట్లకు చేరుకునేలా ప్రయత్నం చేయాలని అన్నారు. త్వరలో జరగబోయే నాబార్డ్ సమీక్ష లో మన బ్యాంకు ' ఏ ' ర్యాంకు అవార్డుగా



పొందడానికి ప్రతి ఒక్కరు ఆర్బిఐ ,నాబార్డ్ ఆదేశాలను పాటిస్తూ బ్యాంకుల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో వజీర్ సుల్తాన్ ,జిఎం ఉషా ,డిజిఎం అశోక్ ,ఏటీఎంలు మధు, గొట్టం స్రవంతి, బోడ రాజు ,గంప స్రవంతి, కృష్ణ మోహన్, డి ఆర్ ఓ ఎస్ డి విజయ్ కుమారి ,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు, పాల్గొన్నారు.

## కొమ్మాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్

**-భక్తులకు సమస్యలు ఎదురైతే డయల్ 100కు సమాచారం అందించాలి**
**-సీసీ కెమెరాల ద్వారా భద్రతా చర్యలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి**

**సంగెం,(గీసుగొండ)మార్చి11(ప్రజాజ్యోతి):** కొమ్మాల లక్ష్మీనరసింహస్వామీ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ అన్నారు. మంగళవారం రోజున మండలంలోని కొమ్మాల లక్ష్మీనరసింహస్వామీ ఆలయంలో మామునూర్ ఏసీపీ తిరుపతి గీసుగొండ సిఐ మహేందర్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నామన్నారు. భక్తులకు సమస్యలు ఎదురైతే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నా రు. సీసీ కెమెరాల ద్వారా భద్రతా చర్యలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. ధర్మ దర్శనం, శీఘ్ర దర్శనం, ఆలయంలోని మిగతా క్యూలైన్ల వద్ద



తొక్కిసలాట జరకుండా చూడాలని సూచించారు. అలాగే పార్కింగ్ విషయంలో పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా ఆలయంలో భక్తులు కన్ఫూజ్ కాకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆయన వెంట గీసుగొండ ఎస్సై కుమార్,సిబ్బంది ఉన్నారు.

# అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు కృషి చేయాలి



**వర్ధన్నపేట మార్చి 11(ప్రజా జ్యోతి):**
మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుము బిగించాలని వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్యాదేవి అన్నారు. మంగళవారం హనుమకొండ డిఆర్డిఏ సమావేశ మందిరంలో మండల స్థాయి సిబ్బంది (సీసీ, ఏపిఎం)లకు మానవ అక్రమ రవాణా అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా మూలాలను గుర్తించడం, ఇట్టి అంశాలపై ప్రతి కుటుంబ పరంగా ప్రతి సంఘం పరంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ద్వారా నిర్మూలించవచ్చని మానవ అక్రమ రవాణా ద్వారా లైంగిక దోపిడీ, అవయవదోపిడి, శ్రామిక దోపిడీ, డ్రగ్స్ రవాణా, లాంటి అసాంఘిక కార్యక్రమాలపై తరచూ ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా మండల స్థాయి సిబ్బంది సీసీలు ఏపీఎంలతోపాటు గ్రామస్థాయిలో పనిచేస్తున్న వివోఏ లకు పిలుపునిచ్చారు. శిక్షణలో ట్రేనర్స్ ముఖ్య ఈశ్వర్ కిరణ్ కృష్ణమూర్తిలు మానవ అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, సంబంధిత చట్టాలు, మొదలగు అంశాలను వివరించారు. జిల్లా ప్రాజెక్టు అధికారులు మునిగాల దయాకర్, భవాని, అనిత సరిత వర్ధన్నపేట మండలం మరియు వివిధ మండలాల ఏపీఎంలు వేణు సురేష్ మహేందర్ సీసీలు గోలి కొమురయ్య సుజాత పద్మ శారద శ్రీలత రమేష్ ఏకాంబరం కటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో ఛత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 11**
గణపురం మండలకేంద్రం లో హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి మహారాజ్ తనయుడు శంబాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఘనపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థుల కు చావ చిత్రాన్ని గణపురం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస థియేటర్లో చూపించడం జరిగింది. బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ ఆధ్వర్యంలో చత్రపతి శంబాజి మహారాజ్ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుంకరి జగన్ రెడ్డి ల్యాదల్ల యాదగిరి గౌడ్ శివ శంకర్ గౌడ్ రమేష్ గారు తదితరులు పాల్గొన్నారు35

# శ్రీరాముడి చిత్రపటంతో కూడిన టీషర్టును పట్టాభి రామాలయంఆలయనికి అందజేసిన ఫ్రొబేల్ మోడల్ స్కూల్ యాజమాన్యం



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 11**
గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళ వారం మండల కేంద్రానికి చెందిన ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్ యాజమాన్య బృందం వారిచే ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అదేవిధంగా ఆలయ అభివృద్ధిలో ప్రతిరోజు పనిచేస్తున్న కమిటీ సభ్యులకి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామివారి చిత్రపటాన్ని ముద్రించిన టీ షర్ట్ లను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకి అందజేయడం జరిగింది అదేవిధంగా యాజమాన్య బృందానికి ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది యాజమాన్యబృందానికి ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూల శ్రీనివాస్ గౌడ్ బూర రాజగోపాల్ మాదాసు అర్జున్ మాదాసు మొగిలి పాండవుల భద్రయ్య బటిక స్వామి దెయ్యాల భద్రయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శాస్త్రీయత పాటించకుండా మున్సిపాలిటీ పన్నులు వసూలు

**- మరిపెడ మున్సిపాలిటీ పన్ను బాధిత అసోసియేషన్ బాధ్యులు**



**మరిపెడ,మార్చి11 (ప్రజాజ్యోతి)**
మహబూబాబాద్ జిల్లామరిపెడ మున్సిపాలిటీలో శాస్త్రీయత పాటించకుండా ఇష్టానుసారంగా అధికారులు పన్నులు వసూలు చేస్తూ, వ్యాపారులను వేధింపులకు గురిచేస్తున్నారని మరిపెడ మున్సిపాలిటీ పన్ను బాధిత అసోసియేషన్ బాధ్యులు ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం మరిపెడ వాసవి క్లబ్ భవనంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో వారు మాట్లాతూ 2018లో మరిపెడ మున్సిపాలిటీ ఏర్పాటు అయిందన్నారు. 2022 మున్సిపాలిటీ పన్నులు విధించి వసూలు చేస్తున్నారని అన్నారు. కానీ కమర్షియల్ ట్యాక్సీ పేరుతో ఓ పద్ధతి లేకుండా కొందరికి తక్కువ, మరికొందరికి పది రేట్లు ఎక్కువ ట్యాక్సీ విధించి అధికారులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో తొర్రూర్, డోర్నకల్, మహబూబాబాద్ మున్సిపాలిటీలు ఉన్నప్పటికీ మరిపెడ మున్సిపాలిటీలోనే అత్యధిక శాతం కమర్షియల్ ట్యాక్సీలు విధించి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని పద్మవతి క్లాత్స్టోర్ షాపు వద్దకు 30 మంది మున్సిపల్ అధికారులు వచ్చి షాపు షటర్కు తాళం వేయడానికి పూనుకోవడం దారుణమన్నారు. ట్యాక్సీ వసూలుపై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేకు తమ సమస్యను పరిష్కరించాలని విన్నవించనట్లు తెలిపారు. ఇప్పటికైన ఉన్నతస్థాయి అధికారులు. పాలకులు స్పందించి అందరికి సమానంగా కమర్షియల్ ట్యాక్సీ వర్తింపు చేయాలని. అప్పటి వరకు పాత పద్ధతి పన్నులనే అనుసరించి వసూలు చేయాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని టాక్సీ బాధితులు,పలు షాపుల యాజమానులు పాల్గొన్నారు. 29

# గిరిజన జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

**- టిడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు వెంకన్ననాయక్**



**దేవరుప్పుల, మార్చి 11(ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలో టిడబ్ల్యూజేఏ జనగామ జిల్లా అధ్యక్షుడు ధరావత్ అశోక్ నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు బానోతూ వెంకన్న నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకన్న నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పని చేస్తున్న గిరిజన జర్నలిస్టు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి శిక్షణ తరగతులు, ఐటిడిఏ తరుపున షరతులు లేకుండా లోన్లు మంజూరు, ఇన్సూరెన్స్ లు , స్వయం ఉపాధి కల్పించుకునేందుకు ప్రోత్సాహాలు తో పాటు మరిన్ని హక్కులు పొందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ జర్నలిస్ట్ లు ముక్తకంఠంతో ఏకా తాటిపై ఉండి ముందుకు పోయే విధంగా కృషి చేస్తూ వారికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సంఘం తరపున ఐడి కార్డు మంజూరు చేసేందుకు సభ్యత్వం తీసుకుంటున్నామని ప్రతి గిరిజన జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. అతి త్వరలో రాష్ట్ర స్థాయి మీటింగ్ ఏర్పాటు నిర్వహించబోతున్నమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా టీడబ్ల్యూజేఏ అధ్యక్షులు రిపోర్టర్లు అశోక్ నాయక్, దేవోజీ నాయక్, శ్రీను నాయక్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాజు నాయక్, సుమన్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలతో గుణపాఠం తప్పదు

**బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**



**పాలకుర్తి మార్చి11(ప్రజా జ్యోతి):**
అభివృద్ధిపై దృష్టి పెట్టాలే తప్ప వ్యక్తిగత విమర్శలు చిల్లర రాజకీయాలు చెస్తే ప్రజలతో గుణపాఠం తప్పదని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాడ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మీటింగులు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అని అన్నారు. గత ప్రభుత్వం నాయకులు క్యాంపు కార్యాలయం లో పార్టీ మీటింగ్ లు నిర్వహిస్తే ఒప్పు అవుతుంది మేము మేము నిర్వహిస్తే తప్పు అవుతుంద మేము ఏనాడూ విమర్శించ చేయలేదని, అభివృద్ధిపై స్పందించాలే గాని వ్యక్తిగతమైన విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. ప్రజలకు నిజమైన సేవ చేయడం కాంగ్రెస్ లక్ష్యంమని అధికారంలో ఉన్నపుడు మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల ఓపిక పడుతున్నారని, ఇలాగే చిల్లర రాజకీయాలు చేస్తే, ప్రజలతో తగిన గుణపాఠం చెబుతారన్నారు. చిల్లర రాజకీయ రాజకీయాలను ప్రోత్సహిస్తే మాజీ మంత్రి దయాకర్ రావు ను నియో జకవర్గ ప్రజలు నిమిషాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగని కుమారస్వామి, మాజీ సర్పంచ్ యాకంతరావు, తొర్రూరు కొడకండ్ల దేవరుప్పుల రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు



**భూపాలపల్లి బ్యూరో మార్చి 11 (ప్రజా జ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామములో నిందితుడు మారుపాక అశోక్ మరియు మారుపాక నాగరాజు అన్నదమ్ములు వీరికి వారి స్వగ్రామ ంలో ఇంటిస్థలం ఉండగా నిందితుడు మరి యు అతని అన్న మారుపాక నాగరాజుమ్మ తుడు అతని తల్లి మారుపాక శంకరమ్మ సమానంగా పంచుకున్నారు. అట్టి స్థలంలో తన వాటాకు వచ్చిన స్థలంలో మృతుడు మారుపాక నాగరాజు చిన్న ఇల్లు నిర్మించుకున్నాడు. నిందితుడు మారుపాక అశోక్ త్రాగుడుకు అలవాటు పడి తన వాటాకు వచ్చిన భూమిని అమ్ముకొని ఖర్చు చేసుకున్నా డు. అప్పటి నుండి అశోక్ తన అన్నను అతను కట్టుకున్న ఇంటిలో వాటా వస్తుందని అతనిని ఇబ్బందులకు గురిచేస్తూ చంపుతానని బెదిరిం చగా అతను గ్రామము నుండి కుటుంబంతో సహా వెళ్ళిపోయి వేరే గ్రామంలో బ్రతుకుతు న్నారు. 2019 సంవత్సరం మే నెలలో 10 తారీకున ఎంపిటిసి ఎలక్షన్ లో ఓటు వేయడా నికి తన ఊరు గంగారం రాగా నిందితుడు ఇంటి స్థలం విషయంలో తన అన్నతో గొడవపడి ఖాళీ బీరు బాటిల్ పగులగొట్టి తన అన్న గొంతులో పొడవగా చనిపోయినాడు మృతుని భార్య మారుపాక సరిత ఫిర్యాదు మేరకు కాటారం పోలీస్ స్టేషన్ లో నిందితుని పై హత్య కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ చేసి సాక్ష్యాదారాలతో నిందితునిపై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు నిందితు నికి జీవిత ఖైదు పది వేల రూపాయలు జరిమాన విదిస్తూ తీర్పు ఇచ్చినారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి, కాటారం సిఐ నాగార్జుణ రావు ఎస్సై అభినవ్ ను ఎస్పీ కిరణ్ ఖరే అభినందించినారు.

# రిజర్వాయర్ సందర్శన.. అధికారులకు చురకలు

**-రైతులు ఎవరు ఆందోళన చెందువద్దు..**
**-రిజర్వాయర్ కి నీళ్లు తెప్పించే బాధ్యత నాది**
**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**



**పర్వతగిరి,మార్చి11(ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రంలోని రిజర్వాయర్ లోకి గత కొద్ది రోజులుగా వస్తున్న ఎస్సారెస్పీ కెనాల్ నీళ్ల రిజర్వాయర్ లోకి రాకుండా దళారులు అడ్డుపడి ఇష్టారీతిన ఒకరు గేట్లు తెరవడం మరొకరు గేట్లు మూయడం, ఏకంగా గేట్లు ఎత్తే మరల రాడ్డనే మాయం చేయడంతో రిజర్వాయర్ క్రింద ఉన్న ఆయకట్టు రైతులు నీళ్లు అందడం లేదని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రిజర్వా యర్, ఎస్సారెస్పీ కెనాల్ ను సందర్శించి ఇరిగేషన్ శాఖ అధికారు లను ఆదేశించి, రైతులు వేసిన పంట పొలాలకు నీళ్ళు అందించలేక జాప్యం చేస్తున్న ఇరిగేషన్ అధికారులను మందలించి, సంబంధిత ఉన్నతాధికా రులతో, కలెక్టర్ తో మాట్లాడి త్వరగా నీళ్లు అందించేలా కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి రైతులు ఎవరు ఆందోళన చెందువద్దు, త్వరలోనే 0. 2 టిఎంసిల సామర్థ్యంగల పర్వతగిరి రిజర్వాయర్ ద్వారా నీళు ్ళ అందించే విధంగా సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఈఎంసి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, అధికారులు, మండల,రైతులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డుకాదు



**పర్వతగిరి, మార్చి 11 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు కష్టపడి చదివి ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వరంగల్ మాజి కార్పొరేటర్ ,ఎడ్యుకేట్ ఏ జనరేషన్ ఆర్గనైజేషన్ ఇన్చార్జి బోడ డిన్నా అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్వేరోస్ నాయకులు గారే జయరాజ్ ఆద్వర్యం లో పదవతరగతి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డుకాదు అని విద్యార్థునిలు ఆత్మవిశ్వాసం తో జీవితం లో ముందుకెళ్లాలని అన్నారు. పర్వతగిరి మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్‌బాబు లు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష సమయం సమీపిస్తునందున ఆందోళనకు, ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి మార్కులు సాధించవచ్చని అన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నజియ సల్మా మాట్లాడుతూ మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పదవతరగతి విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, వరంగల్ జిల్లా నాయకులు తేజస్విని, జోనల్ నాయకులు యకయ్య, బానోత్ రమేష్, రాహుల్,పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జంపిను పరామర్శించిన బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి, మార్చి 11, ప్రజా జ్యోతి** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళ వారంరాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కంతుల జంపి ,ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదంలో గాయపడి, చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా,మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకునీ,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన.మాజీ టీ.పీ.సీ.సీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి.రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సురేందర్రావు,మాజీ వంద్దణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్ ,మండల నాయకులు గారే బిక్ష పతి,పీరని మార య్య,చెందు లింగయ్య, పోగులకొండ వేణు,బైరు పాక కొమురయ్య గౌరీ ఎల్లయ్య మంద సంపత్ కొండేటి సమ్మయ్య అయిత చందు పాల్గొన్నారు.

# మన ఓటు మనకే, బీసీలు సగం -బీసీలకు సగం వాటాదక్కాల్సిందే

**-మనమెంతో మన కంత వాటా రావాలి**
**-ఘనంగా బీసీల బీష్మాచార్యుడు ఉ. సాంబశివరావు 78వ జయంతి ఉత్సవాలు**
**-బీసీ దళపతి డాక్టర్ పరికి పండ్ల అశోక్**



**మరిపెడ,మార్చి11(ప్రజాజ్యోతి)** ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,మహిళ పేద వర్గాల సామాజిక ఉద్యమకారుడిగా, ఉద్యమాల ఉపాధ్యాయుడిగా, అందరికీ సుపరిచితమైన ఉ.సాంబశివరావు 78 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని,బిసి వాద సిద్ధాంత అవగాహనతో కూడిన సామాజిక న్యాయ కార్యాచరణ ప్రణాళిక అయినటువంటి బీసీలు సగం బీసీలకు సగం వాటా అనే శీర్షికతో వారు రచించిన, బి. సీ ల సిద్ధాంత గ్రంథం బీసీ మ్యానిఫెస్టో పుస్తకాన్ని మంగళ వారం నాడు మరిపెడ విలేజ్ లో బీసీ మహాసభ ఆధ్వర్యంలో బీసీ నాయకులు కారంపూడి ఉపేందర్ అధ్యక్షతన ఆవిష్కరించడం నిజంగా వారికి నిజమైన ఘన నివాళి అర్పించినట్లు అవుతుందని, తెరమరుగైన ఇంతటి గొప్ప పుస్తకాన్ని వారి జయంతి సందర్భంగా ముద్రణ లోకి బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు తీసుకురావడం అభినందనీయమని డా.అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి ఘనంగా పూలమాలలతో బి సి నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నాయకులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ మన ఓటు మనకే, బీసీలు సగం బీసీలకు సగం వాటా రాజ్యాంగబద్ధంగా దక్కినప్పుడే వారి ఆత్మ శాంతిస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ పట్టబద్రుల,టీచర్ ఎమ్మెల్సీ, మరియు స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ, మున్సిపాలిటి, కార్పొరేషన్ ఎన్నికల్లో నిలబడ్డ మన బీసీ నాయకులకే ఓటు వేయాలని కోరారు. అనంతరం అతిధులు బిసి మానిఫెస్టో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ బీసీ, కుల, సంక్షేమ సంఘాల నాయకులు– పద్మశాలి సంఘం నాయకులు దేవరశెట్టి తిరుమలయ్య,పెండెం యాకయ్య, దేవరశెట్టి కృష్ణమూర్తి,దేవరశెట్టి వెంకన్న, అరుణ్ కుమార్,ఫ్యామిలీ డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్,రామరాజు మున్నూరుకాపు,కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుంట రాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ,మార్చి 11 ,ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోమంగళవారం కుంట రాజు రోడ్డు ప్రమాదంలో మరణించగా వర్దన్నపేట పోస్ట్ మార్టమ్ మార్చురి వద్ద వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యాన్ని కల్పించిన మాజీ మంత్రి పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూక్య సమ్మయ్య భార్యను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి ,మార్చి 11, ప్రజా జ్యోతి** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగలవారం రాయపర్తి మండల కేంద్రము నకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు భూక్యా సమ్మయ్య సతీమణి స్వల్ప అనారోగ్యానికి గురై తొర్రూర్ పట్టణంలోని నిర్మల హాస్పిటల్లో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుండగా,వారిని పరామర్శించి,వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల ఏస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల ముఖ్య నాయకులు: ఉల్లెంగుల నర్సయ్య,నక్కీరేడ్డి రాజి రేడ్డి పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామాములో ఎల్లమ్మ పండుగ ఉత్సవాలలో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, మార్చి 11 ,ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో బి. ఆర్. ఎస్ పార్టీ ముఖ్య నాయకులు చెట్టే కట్టయ్య ఇంట్లో ఎల్లమ్మ పండుగ ఉత్సవాలలో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుమార్టం మార్చురి వద్ద కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, మార్చి 11,(ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో కుంట రాజు రోడ్డు ప్రమాదంలో మరణించగా, మంగళవారం వర్ధన్నపేట పోస్ట్ మార్టమ్ మార్చురి వద్ద వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కసర బోయిన రాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, మార్చి 11, ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో మంగళవారం బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కసరబోయిన రాజు తండ్రి కాసారబోయిన కొమురయ్య (బొక్కయ్య) అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని ఇసుక క్వారీ లారీలు

**- స్కూలు కాలేజ్ పిల్లలకు తప్పని తిప్పలు**



**భూపాలపల్లి బ్యూరో మార్చి 11 (ప్రజా జ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో సుమారు 11 ఇసుక క్వారీలు నడుస్తుండగా సమయ పాలన లేకుండా విచ్చలవిడిగా ఇసుక లారీలు అధిక స్పీడుతో వెళుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. అదే కాకుండా అధిక స్పీడ్ తో వెళుతూ ప్రమాదాలు జరిగిన రోజులు కూడా ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక క్వారీలు లారీలు ఊర్లలో ప్రవేశించగానే స్పీడ్ తగ్గించి వెళ్లాలని అదే కాకుండా స్కూల్ సమయాల్లో నియంత్రించాలని ఉదయం సాయంత్రం వేళలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని ఈ ప్రాంత ప్రజలు వాపోయారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేయించుకోండి

**- బిఆర్ఎస్ పార్టీ నాయకుల అండదండలు..**
**- ప్రభుత్వంతో ఇబ్బంది పడిన రైతులు..**
**- సర్పంచ్ గా గెలిపిస్తారు**
**బానోత్ వీరేందర్ ఆశాభావం**



**పర్వతగిరి మార్చి 11 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలంలోని ఏబి తండా గ్రామపంచాయతీకి త్వరలో జరిగే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు, ప్రజల అండదండ్రుల తో విజయం సాధిస్తానని గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టి తండాకు చెందిన బానోతు వీరేందర్ ధీమా వ్యక్తం చేస్తున్నాడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇబ్బంది పడిన మా గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులే నన్ను అధిక మెజారిటీతో గెలిపిస్తారని, ఆ నమ్మకం తనపై ఉందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల తీర్మానం ప్రకారం పరిపాలన చేసి చూపిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకుల, కార్యకర్తలు ఆదేశిస్తే ప్రజల ఆశీర్వాదంతో రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పోటీలో ఉంటానని, పార్టీ ఆదేశం మేరకే నడుచుకుంటానని తెలిపారు. ఓట్ల పండుగ వచ్చింది అంటే ముక్కు మొహం తెలియని ఎందరో వ్యక్తులు వచ్చి మేము ఇది చేస్తాం అది చేస్తాం అని చెప్పి మా గ్రామ పంచాయతీ పరిధిలో చెప్పి వెళతా ఉంటారు. రేపు ఏదైనా సమస్య వచ్చిందంటే ఈరోజు చెప్పినవారు ఆరోజు కనిపించారు. కానీ స్థానికునుగా మీలో ఒకడిగా నేను మీతో పాటు ఊరిలోనే ఉండి ప్రజాసేవకు అంకితభావంతో పని చేస్తాను. ఏది ఏమైనా రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తా, ప్రజలు నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే కనీస అవసరాలు అయినా నీరు, పరిశుభ్రత, విద్యుత్తు, రోడ్లు, డ్రైనేజీ తదితర వాటికోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి చేరవేరే విధంగా కృషి చేస్తానని, ప్రజల కష్టసుఖాల లో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలుపుతూ, ప్రజల ఆశీర్వాదం ఉండాలని కోరారు.

## నల్గొండ జిల్లా కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**- కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి**
**- ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి**
**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి**



**మరిపెడ,మార్చి11(ప్రజాజ్యోతి)**
2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు. పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతించిందనిఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డెల రామ్మూర్తి అన్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జరిగిన కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశంలో రామ్మూర్తి ముఖ్యఅతిది ;గా పాల్గొన్నారు. ఈ సమావేశానికి చీపిరి యాకయ్య అధ్యక్షత వహించగా, దొడ్డెల రామ్మూర్తి మాట్లాడు తూ నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా ఆయన నల్గొండ లో జరిగి న సంఘటనపై ఆయన స్పందించారు. రామ్మూ ర్తి మాట్లాడుతూ 2018 లో వైశ్య కులానికి సంబంధిం చిన అమృతను కులాంతర వివాహం చేసుక ున్నాడనే పేరిట పెరుమాళ్ళ ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకం గా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కేవీపీస్ సంపూర్ణంగా స్వాగతిస్తుంద న్నారు. ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వా మికి పూర్తిస్థాయి రక్షణ కల్పించా లని వారు కోరారు రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలు జరిగాయన్నారు నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకా రులకు కనువిప్పు కల గాలన్నారు కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు నాడు మారుతి రావుకు మద్దతుగా అంతకులకు అండగా నల్గొండ లో ప్రదర్శ న చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండిం చాల న్నారు. రాష్ట్రం లో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ఆయన కోరారు ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరఫున ఉన్న బంధువులు గాని కిరాయి హంతకులు గాని ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని కోరా రు. ఈ పోరాటంలో మొదటి నుంచి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆనాడు ప్రణయ్ డెడ్ బాడీతో సుమారు 24 గంటలపాటు పోరాటంలో ప్రముఖం గా నిలబడిందన్నారు. అమృ తకు అండగాఢిల్లీ నుంచి పార్లమెంటు సభ్యులను రప్పించిందన్నారు . తమిళనాడులో కుల దురహ ంకార హత్యకు గురైన ఆ పోరాటంలో గెలిచిన కౌసల్య ను అమృతకు భరోసాను ఇప్పించడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు పోలీసులకు మీడియాకు, కేవీపీఎస్ తో పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు కెవిపిఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు ందన్నారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు జిన్నా లచ్చన్న, చీపిరి యాకయ్య,నిడుగొండ చంటి, సిరిగిరి శ్యామసుందర్,శేషం ప్రశాంత్,సోమవారపు ఎల్లయ్య,పులి వెంకటేశ్వర్లు,మందుల మహేందర్, గట్టిగా వెంకట రాములు,బాణాల ఎల్లయ్య,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు



**మహాముత్తారం,మార్చి 11. ప్రజాజ్యోతి**
ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పంగ రాజయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పంగ రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగల పట్ల చూపుతున్న వివక్షను మార్చుకోవాలని అన్నారు. నిండు అసెంబ్లీలో ఏదైతే రేవంత రెడ్డి మాట ఇచ్చినాడో అదే మాట ప్రకారం వర్గీకరణ బిల్లును ఆమోదింపచేసిన తర్వాతేనే నియామకాలు చేపట్టాలని సూచించారు. అలా కాకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగల నుండి పోరు తప్పదని హెచ్చరించారు. మాదిగలను వంచించి మోసపూరితంగా వ్యవహరిస్తున్న తీరు చూస్తే మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఉనికి చాటుకోవడానికి కూడా వీలు లేనంతగా మాదిగలు ఉద్యమాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ తీరును మార్చుకొని వర్గీకరణ అయ్యేవరకు ప్రభుత్వ నియాకాలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరపాక లచ్చయ్య ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు పులియాల రాజయ్య గౌరవ అధ్యక్షులు పంగ దేవేందర్ నాయకులు పంగ తరుణ్ నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి మార్చి 11 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గుండెబోయిన ఎల్లయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా, మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, బందెల బాలరాజు చిన్నాల ఉప్పలయ్య చందు రాము స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**రాయపర్తి మార్చి 11 ప్రజా జ్యోతి.**
పాలకుర్తి నియోజకవర్గంలో అంతరాజ్తీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన వేట. తొర్రూరు మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్ లో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేట ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో వివిధ రంగాల్లో గొప్ప ప్రగతి సాధించిన మహిళలను సన్మానించడం ద్వారా సమాజంలో మహిళా సాధికారత, వారి కృషికి అభినంద నలు తెలియజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు వేట ఫౌండర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మహిళా మణు లను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఈ సమాజా నికి నిలువెత్తు ప్రేరణ పురుషుల కంటే తక్కువ కాకుండా, అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను నిరూపిం చుకుంటున్నారు. ప్రతి మహిళ తన లక్ష్యాలను సాధించేందుకు ధైర్యంగా ముందుకెళ్లాలి, ఎలాంటి అడ్డంకులైనా ఎదుర్కొని, విజయాన్ని సాధించగలరని సూచించారు. ప్రభుత్వ పథకాల ను ఉపయోగించుకోవాలి మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్కరణ లకు తోడ్పాటు సమాజంలో మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మరిన్ని సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా సాధికా రత అనేది కుటుంబాల అభివృద్ధికి పునాది మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. వేట ఫౌండర్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వేడుకను మహిళల ప్రగతికి అంకితం చేస్తూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కోరారు. 19

# చాకలి ఐలమ్మ వారసుడు, రామచంద్రు మృతి సమాజానికి తీరని లోటు

**- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి మార్చి 11 ( ప్రజా జ్యోతి ):**
మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ మనుమడు మాజీ సర్పంచ్ రామచంద్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించారు. వారితో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, అందే యాకయ్య, గోనె మహేందర్ రెడ్డి, కమ్మగాని నాగయ్య, పన్నీరు వెంకన్న, పెనుగొండ రమేష్, ఎడవెల్లి సోమయ్య, ఆకుల నాగ రాజు, గుడ్ల వెంకన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 47



# పద్మశాలి కుల అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా

**- దిడ్డి రమేష్**



**శాయంపేట మార్చి 11 ( ప్రజా జ్యోతి ):**
పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దిడ్డి రమేష్ మంగళవారం నియమక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతు నియామక పత్రం అందజేసిన పద్మశాలి సంఘ పెద్దలు రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు బచ్చు ఆనందం, ఆడెపు రవీందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం వరంగల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దిడ్డి రమేష్ ను ప్రధాన కార్యదర్శిగా నియమించామని, పద్మశాలి సంఘంలో గత కొద్ది సంవత్సరాలుగా ఉత్సాహంగా పనిచేస్తూ, కులాభివృద్ధికి పాటుపడుతున్నందుకు సేవలను గుర్తించి నియమించినట్లు పద్మశాలి సంఘ పెద్దలు తెలిపారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు అభినందనలు తెలిపిన రమేష్ సంఘ కార్యక్రమాలకు, పద్మశాలి కులాభివృద్ధికి నా వంతు సహకారాన్ని అందిస్తూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, పసునూటి బిక్షపతి పాల్గొన్నారు.

# రైతులు సాగు చేసే పంటలకు సాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ.**

**- పురుగుల మందుల డీలర్లకు అవగాహన కార్యక్రమం.**



**రాయపర్తి, మార్చి 11, ప్రజా జ్యోతి.**
వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మికంగా జిల్లా అధికారులతో పాటు రాయపర్తి మండలంను మంగళవారం సందర్శించడం జరిగింది. మండలంలో ఏ ఏ గ్రామాలలో సాగు నీటి ఎద్దడి ఏమైనా ఉందా మరియు పంటలకు నీటి ఎద్దడి నివారణకు పరిశీలన చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి మండల అధికారులు కలిసి రాయపర్తి మండలంలోనీ గ్రామాల లోపర్యటించడం జరిగింది. నీటి పారుదల శాఖ అధికారులు కూడా కాలువ ద్వారా ఎక్కడ కూడా నీటి ఎద్దడి లేదనేది చూపించడం జరిగింది. అలాగే ఇబ్బంది ఉన్నచోట సంబంధిత రైతులు మరియు అధికారులతో కలిసి సమస్యను పరిష్కరించాలని సూచించడం జరిగింది. దీని అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి రాయపర్తి రైతు వేదికలో మండలంలోని పురుగు మందుల డీలర్స్ కు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. డీలర్లకు ఆన్లైన్లో పురుగు మందుల స్టాక్ వివరాలు ఏ విధంగా నమోదు చేయాలని శిక్షణ ఇవ్వడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి డీలర్స్ కు ఉద్దేశించి ప్రతి ఒక్క డీలరు సేల్ ఇన్ వాయిస్, మరియు స్టాక్ రిజిస్టర్లు ఇన్వాయిస్ లో అన్నీ కూడా సరిగ్గా మెయింటైన్ చేసుకోవాలని సూచించడం జరిగింది. డీలర్స్ అందరు కూడా ఎటువంటి పెండింగ్ లేకుండా ఈ పాస్ మిషన్ లో కూడా స్టాక్ క్లియర్ చేయాలి అన్నారు. మరియు రసీదులు పెండింగ్ లేకుండా మరియు రైతులకు రసీదు ఇస్తూ, అన్ని కూడా రూల్స్ ప్రకారం, యాక్ట్ ప్రకారం నడుచుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గారు కె. అనురాధ , మరియు మండల వ్యవసాయ అధికారి వీరభద్రం మరియు విస్తీర్ణ అధికారులు రాజేష్ మండలంలోని ఎరువుల డీలర్స్ పాల్గొనడం జరిగింది.

# మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలని గవర్నర్ కు వినతి

**- విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించిన గవర్నర్**



**వెంకటాపురం,మార్చి11 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ప్రభుత్వం,అధికారులు తమ విధులు సరిగా నిర్వర్తించక పోవడం కారణంగానే అనుమతులు లేని విదేశీ విత్తన కంపెనీలు అన్నదాతలను మోసం చేస్తున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి అన్నారు. మంగళవారం నర్సింహా మూర్తి మొక్కజొన్న రైతులతో పాటు వెళ్లి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లాలోని కొండపర్తి ఆదివాసీ గ్రామాన్ని దత్త తీసుకోవడానికి వచ్చిన సందర్భంగా ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. బహుళజాతి విదేశీ విత్తన మొక్కజొన్న కంపెనీలు మారు మూల ఏజెన్సీ గ్రామాలను ఎంచుకొని రైతుల చేత గుట్టు చప్పుడు కాకుండా మక్కజొన్న పంట సాగు చేపిస్తున్నారని గవర్నర్ కు తెలిపారు. మండలంలోని కొంతమంది ఆర్గనైజర్లుగా వ్యవహారిస్తూ కంపెనీలను ఏజెన్సీ ప్రాంతానికి తీసుకొచ్చి రైతులను కోట్ల రూపాయల మేరకు మోసం చేస్తున్నారని రైతులు అన్నారు. అధిక దిగుబడులు వస్తాయని,ధరలు అధికంగా ఇస్తామని ఒప్పంద వ్యవసాయం అని మోసం చేస్తున్నారని వివరించారు. పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఆర్గనైజర్లు,కంపెనీలు ముందుకు రావడం లేదన్నారు. రైతులకు ఒప్పంద వ్యవసాయం అని చెప్పి ఎటువంటి ఒప్పంద పత్రాలు ఇవ్వలేదని రైతులు గవర్నర్ ముందు వాపోయారు. కంపెనీ టన్నుకు కల్పించే మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదన్నారు. కంపెనీ ఇచ్చే వాస్తవ ధర ఆర్గనైజర్లు రైతులకు ఇవ్వడం లేదన్నారు. దీనితో రైతులు లక్షల రూపాయలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని తెలియపర్చారు. నష్టపరిహారం ఇవ్వమని ఆర్గనైజర్లను అడిగితే అప్పులు కట్టమని బెదిరిస్తున్నట్లు గవర్నర్ దృష్టి కి తీసుకెళ్లారు. ముందుగా ఆర్గనైజర్ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు రైతులు తెలిపారు. మొక్కజొన్న చేనులో పని చేసిన కూలీలకు,పొట్టలు తిన్న రైతులకు పక్షవాతం వచ్చి మంచం పట్టారని అన్నారు. జన్యు మార్పిడి విత్తనాల సాగు చేస్తూ ఉన్నట్టు రైతులు అనుమానం వ్యక్తం చేసారు. సమగ్ర విచారణ చేపట్టి రైతులను మోసం చేసిన మొక్కజొన్న కంపెనీల పైన,సంబంధిత ఆర్గనైజర్ల పైన కఠిన చర్యలు తీసుకోవాలని గవర్నర్ కలెక్టర్ దివాకర టి.ఎస్ కు సూచించారు. సమస్య సత్వరమే పరిస్కారం అవుతుందని,రైతులకు న్యాయం జరుగుతుందని గవర్నర్ హామీ ఇచ్చారని రైతులు ఈ సందర్బంగా తెలియజేసారు. పాయం రాంబాబు,నాగుల ప్రవీణ్,లేకం మధు,మిచ్చా ధన,అట్టం సారయ్య,మిచ్చా వెంకటరమణ రైతులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే



**టేకుమట్ల మార్చి 11 (ప్రజాజ్యోతి) :**
మండలంలోనిఅంకుషాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని యువజన కాంగ్రెస్ నాయకుడు పండుగ అనిల్ మంగళవారం ఉదయం మృతిచెందగా అనిల్ అంతిమ యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్యాడ మోసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. అనిల్ మృదు స్వభావి అందరితో కలిసిమెలిసి మర్యాదగా ఉండేవారు. కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేసేవారు. అతని అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,పవిత్ర ఆత్మకుశాంతిచేకూరాలని అ భగవంతున్ని వేడుకుంటున్నట్లు ఎమ్మెల్యేఅన్నారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ అంతిమయాత్రలో పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,బండ శ్రీకాంత్,మాదం కొమురయ్య,తోట గట్టయ్య,సంగి రవి,అల్లం ఓదెలు,బొల్లపెల్లి శ్రీకాంత్ గౌడ్,మంద రవి,కుమార్,గజ్జి రమేష్,కిరణ్,నరేష్, రవి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు. 32

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్



**గణపురం మార్చి, 11(ప్రజాజ్యోతి):**
గణపురం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ గారి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. 33

## అనారోగ్యంతో మృతి చెందిన పెండ్యాల శంకర్ ముదిరాజ్ కుటుంబాన్ని పరామర్శించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 11**
గణపురం మండల కేంద్రంలో గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం హైదరాబాదులోని ఎం ఎన్ జె హాస్పటల్లో మృతి చెందగా నేడు గణపురం మండల కేంద్రంలోని శివ శంకర్ నివాసానికి చేరుకొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బి34

## పార్లమెంట్ సమావేశాల్లో లంబాడ బాష లిపిని అధికారిక భాషగా ప్రకటించాలి

**-బాష లిపి ధరవాత్ సాంబయ్య నాయక్ డిమాండ్**


**సంగెం,మార్చి11(ప్రజాజ్యోతి):**



పార్లమెంట్ సమావేశాల్లో లంబాడీ బాష మాట్లాడే ఎంపీల సంఖ్య 160 మంది ఉన్నారని లంబాడీ బాష లిపిని వెంటనే పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని బాష లిపి ధరవాత్ సాంబయ్య నాయక్ అన్నారు .మంగళవారం ఆయన మాట్లాడుతూ..పార్లమెంట్ లో సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో లంబాడా బాష లిపి,అక్షరాలను హింది ఇంగ్లీష్ తెలుగు ఈ ముడు పదాల నుండి లంబాడీ అనే పదం నాల్గవ పదం వచ్చిందని కావున లంబాడీ బాషను అధికారిక బాష చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మొత్తం లంబాడీ ఎంపీల సంఖ్య 160 మంది ఉంటే,ఎమ్మెల్యేల సంఖ్య 800 మంది ఉన్నారని అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో లంబాడీ బాషను అధికారబాషా గా ప్రకటించాలని ధరవాత్ సాంబయ్య నాయక్ డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే అసమర్ధత వల్ల పంట పొలాలు ఎండిపోతున్నాయి

**- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**శాయంపేట మార్చి 11**
**ప్రజా జ్యోతి :**
స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అసమర్ధత వల్లనే పంట పొలాలు ఎండిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. మంగళవారం మండలంలోని జోగంపల్లి పంప్ హౌస్ వద్ద చలివాగు ప్రాజెక్టులో కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చూడాలని బి ఆర్ ఎస్ నాయకులతో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ఇక్కడి రైతులను కాదని ధర్మసాగర్ కు నీటిని పంపు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ అసమర్ధ ప్రభుత్వం వల్ల నెలరోజులు పాటు చలివాగులోకి నీటిని పంపింగ్ చేయకపోవడం వల్లే రైతులు ఈ సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.
కచంలో కూడున్న తినలేని పరిస్థితి అన్నట్లు, ధర్మసాగర్ వరకు నీటిని పంపు చేసే చలివాగు ప్రాజెక్ట్ చేరువలో ఉన్న ఇక్కడి రైతులకు సాగు నీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను చూసి రైతన్న దిగ్భ్రాంతి చెంది రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్న కనీసం కనికరం చూపించని ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు. పంపు హౌస్ సి ఈ అశోక్ కుమార్ కి ఫోన్ చేసి చలివాగు ప్రాజెక్ట్ లో కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు చేపట్టి చలివాగు ఆయకట్టు వెంట పండే పంట పొలాలకు సాగు నీరు విడుదల చేసిన తరువాతే పైకి ధర్మసాగర్ కి నీటిని పంపిణీ చేయాలని, అలా కాదని ఇక్కడి రైతులు రైతులు కాదన్నట్టు,వారే రైతులు అన్నట్టు ఇక్కడి పంట పొలాలను ఎండబెట్టి పైకి నీటిని తీసుకెళ్ళాలని చూస్తే,చూస్తూ ఊరుకునేది లేదని పంపు మోటార్లు బంధు పెడతామని హెచ్చరించారు. ప్రస్తుతం పది అడుగుల నీటిమట్టం మాత్రమే నీటి మట్టం ఉంది అన్నారు. నెల రోజుల పాటు చలివాగు ప్రాజెక్ట్ లోకి నీటిని విడుదల బంధు పెట్టడం వల్లే ఈ సమస్య ఏర్పడింది అన్నారు. మేము డిమాండ్ చేసేది ఏమిటంటే రైతులకు సాగు, తాగు నీటిని విడుదల చేసిన తరువాత కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు తీసుకొని తరువాత పైకి నీటిని పంపు చేయాలి అన్నారు. నీటి మట్టం పెరిగే వరకు మోటార్లు బంధు పెట్టాలని డిమాండ్ చేశారు. అన్నపూర్ణ రాష్ట్రంగా ఉన్న నా తెలంగాణ రాష్ట్రాన్ని అనాలోచిత పరిపాలన అసమర్ధత వల్ల, చేతకానితనం వల్ల ఈ రోజు రైతులు ఎంతో ఆందో ళనతో తీవ్రమైన నిరాశ నిస్పృహల మధ్య రైతులు ఉన్నారు. అందుకే ఈ రోజు రైతుల పక్షాన,ప్రజల పక్షాన చలివాగు ప్రాజెక్టు వద్ద ధర్నా చేయాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. జనవరి నెలలో దాదాపు నెల రోజుల పాటు చలివాగు ప్రాజెక్ట్ లోకి నీటి పంపిణీ జరగలేదు ఎందుకు జరగలేదు అంటే కాంట్రాక్టర్కి ఇవ్వాల్సిన 4 నుండి 5 కోట్ల రూపాయల బిల్లు ఇవ్వకపోవడం, స్పందించకపో వడంతో అక్కడి వర్కర్స్ జీతాలు ఇవ్వకపోవడం వల్ల పంపింగ్ బంధు చేయడంతో ఈ సమస్య ఏర్పడింది అన్నారు .రైతులకు సంబంధించిన విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంది. ఇక్కడుండేటట్టువంటి స్థానిక ఎమ్మెల్యే అసమర్ధత చాలా స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. నేను ఎంఎల్ఏ గా అధికార పక్షంలో ఉన్నప్పుడు,నాకు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్ వచ్చినప్పటికీ నేను ఎమ్మెల్యేగా ఒక్కటే చెప్పిన నా రైతుల పంట పొలాలు బంధు పెట్టి పైకి నీటిని పంపు చేయలేనని ఖరాఖండిగా చెప్పి ఆ రోజు చలివాగు పంపు మోటార్లు బంధు పెట్టి చలివాగు ఆయకట్టు పొలాలకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి ఈ రోజు ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాం, పైనుండే పొలాలకు నీళ్లు పోతాయి ఇక్కడి పంట పొలాలు ఎండగొడితే మాత్రం ఎకరాకు రూ. 50000 వేల నష్ట పరిహారం ఈ ప్రభుత్వం బేషరతుగా ఇవ్వకపోతే మాత్రం ఖచ్చితంగా ఈ ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించారు. ఇరిగేషన్ ఈ ఈ 6 రోజుల లోపుల 15 అడుగుల నీటిమట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ కనుక 15 అడుగుల నీటిమట్టం రాకుండా ఇక్కడి పంట పొలాలు ఎండగోడితే మాత్రం రైతుల పక్షాన ఉద్యమం చేస్తాం. అవసరం అయితే మేమే తాళాలు పగల గొట్టి,మోటార్లు బంధు పెడతామని హెచ్చరించి ధర్నాను విరమించుకు న్నారు. ఈ కార్యక్రమంలో శాయంపేట, గోరికొత్తపల్లి,రేగొండ,చిట్యాల, మొగుళ్ళపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన జర్నలిస్టులకు సంక్షేమ పథకాలను అందించాలి

**- టిడబ్ల్యూజేప రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్**



**పాలకుర్తి మార్చి 11( ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో మీడియా రంగంలో పనిచేస్తున్న గిరిజన జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను అందించాలని టి డబ్ల్యూ జేఏ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో గిరిజన జర్నలిస్టుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజేఏ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా రాజుతో కలిసి వెంకన్న నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పని చేస్తున్న గిరిజన జర్నలిస్ట్ లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గిరిజన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు, గిరిజన జర్నలిస్టులకు శిక్షణ ఇచ్చేందుకు ఐటీడీఏ, ప్రెస్ అకాడమీ సంయుక్తంగా కృషి చేయాలని అన్నారు. గిరిజన జర్నలిస్టులకు ఎలాంటి షరతులు లేకుండా ఐటిడిఏ రుణాలను మంజూరు చేసి జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గిరిజన జర్నలిస్టులకు స్వయం ఉపాధి కల్పించుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహించాలని, సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ జర్నలిస్ట్ లు సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గిరిజన జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు గిరిజన జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు తో పాటు జిల్లా, రాష్ట్ర మహాసభలను నిర్వహించి కమిటీలను ఎన్నుకుంటామని తెలిపారు. సభ్యత్వం పొందిన గిరిజన జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు గిరిజన జర్నలిస్టులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. టియుడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు ధారావత్ అశోక్ నాయక్, నాయకుల42

## గవర్నర్ ను కలిసిన టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా నాయకులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ములుగు జిల్లా పర్యటన సందర్భంగా టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో మేడారంలో టిఎన్జీఓస్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీఓస్ యూనియన్ గురించి గవర్నర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓస్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య,ఉపాధ్యక్షుడు టి. ప్రదీప్,జాయింట్ సెక్రెటరీ పి. శ్రీవాణి,అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత,పంచాయతీ సెక్రటరీల ఫోరం అధ్యక్షుడు పిట్టల రవి పాల్గొన్నారు. 40

# తేజస్విని రెడ్డిని సన్మానించిన మాజీ ఎంపీటీసీ

**శాయంపేట మార్చి 11 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో శాయంపేట మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన జిన్నా తేజస్విని రెడ్డి 532.5 మార్కులతో రాష్ట్ర రెండవ ర్యాంకర్ గా నిలిచింది. మంగళవారం మాందరపేట మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్ తేజస్విని రెడ్డి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన చదువుల తల్లి, సరస్వతీ పుత్రిక జిన్నా తేజస్విని రెడ్డి కృషి, పట్టుదల నేటి యువతకు ఎందరికో ఆదర్శప్రాయమని అన్నారు. వారి తాత జిన్నా రమణారెడ్డి భారత సైనిక దళంలో ఆర్మీగా పనిచేసి అత్యుత్తమ సేవలు అందించారని చిన్నప్పుడు మమ్మల్ని అందరినీ చదువుల్లో, ఆటల్లో అనేక రకాలుగా ప్రోత్సహించే వారని గుర్తుకు చేశారు. రమణారెడ్డి వారసురాలిగా తన మనవరాలు మా ఊరి పేరును, కీర్తిని పెంచారని అన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్లుగా కృషిచేసి పని చేస్తే ఎంతటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చనే ఫలితాన్ని



నేడు తేజస్విని రెడ్డి నిజం చేసి చూపించారని అన్నారు. నేటి యువత తేజస్విని రెడ్డి జీవితాన్ని ఆదర్శప్రాయంగా తీసుకొని చదువుల్లో, ఉద్యోగాల్లో, ఉపాధి మార్గాల్లో ఉత్తమ స్థానాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరలో డీజేలు రికార్డింగ్ డాన్సులు నిషేధం..!

**మామునూరు ఏసీపీ తిరుపతి**
**-విష్ణుప్రియ గార్డెన్స్ లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతొ సమీక్ష సమావేశం**
**-అన్ని రాజకీయ పార్టీల నాయకుల నుంచి సలహాలు సూచనలు తీసుకున్న ఏసిపి**




**సంగెం, (గీసుగొండ), మార్చి 11 (ప్రజాజ్యోతి):**

కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరలో డీజేలు రికార్డింగ్ డాన్సులు నిషేధమని మామునూరు ఏసీపీ తిరుపతి అన్నారు. మండలంలోని కొమ్మాల ఆలయం వద్ద ఉన్న విష్ణుప్రియ గార్డెన్స్ లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతొ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకుల నుంచి సలహాలు సూచనలు ఏసిపి తీసుకున్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్ మాట్లాడుతూ..పోలీసు శాఖ వారు ప్రభబండ్ల ప్రవేశం నిష్క్రమణంను నియంత్రిస్తే జాతరలో ఇబ్బంది కలగదని అన్నారు. ఎంసీపీఐ నాయకులు గోనె కుమారస్వామి మాట్లాడుతూ.. పోలీస్ శాఖ అన్ని పార్టీల ప్రభలకు సముచిత స్థానం ఇవ్వాలని అన్నారు. అన్ని పార్టీల ప్రభలకు ధమాషా పద్ధతిలో సమయం కేటాయించాలని కోరారు. బీజేపీ జిల్లా కార్యదర్శి కూతురు రాజు మాట్లాడుతూ..పోలీస్ శాఖ అధికార ప్రతిపక్షం అని తేడా లేకుండా ముందుగా ఏ ప్రభబండి వస్తుందో దానినే జాతరలోకి వెళ్ళనివ్వాలని, అన్ని పార్టీలను ఒకే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా జాతరలో బెల్ట్ షాపులను నియంత్రించాలని పోలీసు వారిని కోరారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భరత్ కుమార్ మాట్లా డుతూ..నేను పోలీసు శాఖ వారు పిలిస్తేనే ఇక్కడికి వచ్చానని అన్నారు. కొంతమంది నాయకుల లాగా సొంత డబ్బాలు, కొట్టడానికి రాలేదన్నారు. జాతరలో వ్యాపారులు లాభార్జన కోసం అధిక ధరలు వేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా ధరలు నియంత్రించా లన్నారు. జాత రను శాంతియు తంగా నిర్వహించి మిగతా మండలాలకు ఆదర్శంగా ఉండాలని కోరారు. అన్ని పార్టీల నుంచి సూచనలు తీసుకున్న అనంతరం మాము నూరు ఏసీపీ తిరుపతి మాట్లాడుతూ..కొమ్మాల జాతరలో సాంప్రదాయంగా వస్తున్న ప్రభబండ్లకు అనుమతిస్తూనే, డీజేలకు రికార్డింగ్ డాన్స్ లకు మాత్రం నిషేధం విధించామన్నారు. పోలీసు శాఖ వారికి అన్ని పార్టీలు సమానమే అని చట్టం ఎవరికి చుట్టం కాదని అన్నారు. ఎవరు పట్టుదలకు పోకుండా భక్తి భావంతో జాతరను శాంతియుతంగా విజయవంతం చేయాలన్నారు. జాతరలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా డ్రోన్ కెమెరాలతో ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తామన్నారు. 400 మంది పోలీసు సిబ్బందితో జాతరలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేస్తామని అన్నారు. పదిమందిలో ఎవరో ఒకరు గొడవలకు కారణం అవుతారని ,అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. పోలీసు శాఖ వారి సూచనలను పాటించని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్, గీసుగొండ సీఐ మహేందర్, దుగ్గొండి సీఐ సాయిరాం, నర్సంపేట సీఐ రమణమూర్తి, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు, ఆలయ అర్చకులు రామాచార్యులు, గీసుగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొమరారెడ్డి, అల్లం మర్రెడ్డి మాజీ సర్పంచులు గోనె మల్లారెడ్డి, దౌడు బాబు, మాజీ ఎంపీటీసీలు బిక్షపతి, వీరారావు, బిజెపి మండల అధ్యక్షుడు చొక్కం శ్రీనివాస్, ముల్క ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు అంకతి నాగేశ్వరరావు, శిరీసే శ్రీకాంత్, ప్రసాద్ ఆయా పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత



**భూపాలపల్లి బ్యూరో మార్చి 11 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజి గ్రౌండ్ సమీపంలో నిషేదిత గంజాయిని సరఫరా చేస్తూ, తాగుతున్నారనె నమ్మదగినతో మంగళవారం రోజున ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో డిగ్రీ కాలేజి పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా ఒక వ్యక్తి నెంబర్ ప్లేట్ లేని బ్లాక్ కలర్ స్ప్లెండర్ ప్లస్ బైక్ మీద డిగ్రీ కాలేజి గ్రౌండ్ కి వస్తుండగా అట్టి వ్యక్తిని ఆపి, మోటార్ సైకిల్ ను తనిఖి చేయగా మోటార్ సైకిల్ ట్యాంక్ కవర్ యందు గల సంచిలో ఒక నలుపు రంగు కవర్ దొరికింది. దానిని పంచుల సమక్షములో తెరిచి చూడగా దానిలో ఎండిపోయిన గంజాయి దొరికిందని అట్టి వ్యక్తి పేరు షేక్ లుక్మన్, అతనికి మహారాష్ట్ర కు చెందిన అహేరి తాలుక, ఆళ్లపల్లి గ్రామంలోని మామాజి అను వ్యక్తి వద్ద గంజాయి కనుగోలు చేసి, అతను కొంచెం తాగుతూ, మిగిలినది, తెలిసిన వాళ్ళకు అమ్మేవాడని అట్టి గంజాయి యొక్క బరువు (625) గ్రాములు గా ఉందని వెంటనే అట్టి బైక్ ను మరియు గంజాయిను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి, విచారణ అనంతరం అట్టి వ్యక్తిని కోర్టు ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై అన్నారు. యువత మత్తు పదార్థాలైన గంజాయికి అలవాటు పడి తాగవద్దని, ఒకవేళ తాగినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తప్పవని, ఎస్సై కే. పవన్ కుమార్ హెచ్చరించారు.

## మండల కేంద్రంలో ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు



**భూపాలపల్లి బ్యూరో మార్చి 11 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగల పట్ల చూపుతున్న వివక్షను మార్చుకోవాలని నిండు అసెంబ్లీలో ఏదైతే రేవంత్ రెడ్డి మాట ఇచ్చినాడో అదే మాట ప్రకారం వర్గీకరణ బిల్లును ఆమోదింప జేసిన తర్వాతేనే నియామకాలు చేపట్టాలని అలా కాకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగలకు ప్రత్యక్ష పోరు తప్పదని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఉనికి చాటుకోవడానికి కూడా వీలు లేనంతగా మాదిగలు ఉద్యమాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ తీరును మార్చుకొని వర్గీకరణ అయ్యేవరకు ప్రభుత్వ నియాకాలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొలుగూరి రాజయ్య, బెల్లంపల్లి మల్లేష్, చింతకుంట్ల సదానందం, లింగాల సుశాంత్, బెల్లంపల్లి జాషువా, లింగాల సాగర్, నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మార్చి 11.**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో భూపాలపల్లి పురపాలక సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే రోగులు వారి సహాయకుల సౌకర్యార్థం నాణ్యమైన భోజనం అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఈ తరహా క్యాంటీన్ లను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగా మహిళలకు ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంటీన్ లో అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, మెప్మా డీ.ఎం.సీ వేములవాడ రాజేశ్వరి, ఎ.డి.ఎం.సి శ్యామ్, హాస్పిటల్ సూపరిండెంట్ నవీన్ కుమార్ మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పర్వతాల శివాలయాన్ని దర్శించుకున్న ఎర్రబెల్లి దంపతులు



**పర్వతగిరి, మార్చి 11(ప్రజాజ్యోతి)**

పర్వతగిరి లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పర్వతాల శివాలయాన్ని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దంపతులు ఉషా దయాకర్ రావు దర్శించుకున్నారు. హైదరాబాద్ నుండి వచ్చిన బంధువులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి యొక్క ప్రాముఖ్యత గురించి తోటి బంధువులందరికీ వివరించారు. ఈ సందర్భంగా జువ్వాడి వినాయకరావు, జువారి నర్సింగరావు, పుల్లూరి కిషన్ రావు భారతి కలిపి 6,600 విరాళాన్ని గుడికి అందజేశారు. దాతలను పర్వతగిరి మాజీ సర్పంచ్ చింతపట్ల సోమేశ్వరరావు సన్మానించారు.

## జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో క్రీడలు



**భూపాలపల్లి టౌన్, మార్చి, 11(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకొని జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ గారి కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో క్రీడలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి హాజరు కావడం జరిగింది. క్రీడలు అనేవి మానసికంగా ఉత్సాహం కలిగిస్తాయని అదేవిధంగా శారీరకంగా కూడా ఉపయోగపడతాయని క్రీడలలో గెలుపు ఓటములు సహజమని తెలియజేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి మల్లీశ్వరి మాట్లాడుతూ ఓటమి చెందితే బాధపడొద్దని గెలుపు వస్తే ఉప్పొంగి పోవద్దని ప్రతి దానిలో గెలుపోటములు సహజమని , తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాధిక, మెప్మా డీఎంసీ రాజేశ్వరి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ,అంగన్వాడీ టీచర్లు, కలెక్టరేట్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలి

**-ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త భాద్యతగా తీసుకొని సభను విజయవంతం చేయాలి.**

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 11 ( ప్రజాజ్యోతి ) :** – స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి విస్తృత స్థాయి సమావేశాన్ని నిత్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఆయా గ్రామాల నుండి ఎంత మంది వస్తారు. వారికీ ఏర్పాటు చేయాల్సిన వాహనాల ఏర్పాటు పై నాయకులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి చేయని విధంగా 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చారని తెలిపారు. మన నియోజకవర్గంపై ప్రేమతో నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా 50వేల మందికి తగ్గకుండా సభ నిర్వహించాలని ఇందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత తీసుకోవాలని వెల్లడించారు. గ్రామాల నుండి మహిళలను ఎక్కువగా తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతీ ఒక్కరూ ఈ సభను ప్రతిష్టాత్మాకంగా తీసుకొని విజయవంతం చేయాలని కోరారు. కొంత మంది సభలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తారని అలాంటి వారిని గుర్తించి సభకు తీసుకురాకుండా గ్రామ నాయకులు చూసుకోవాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే ప్రతీ ఒక్కరూ సభను జయప్రదం చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, సీనియర్ నాయకుడు చింత కుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, బూర్ల శంకర్, గన్ను నర్సింహులు, పోగుల సారంగపాణి, గట్టు రమేష్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు,పాల్గొన్నారు. 43




# త్రిముఖ పోటీలో చదరంగం



**ఓనర్ ఒకరు... భయానా మరొకరు... భూమి నాది అంటూ ఇంకొకరు...**

**చిలికి చిలికి గాలి వానగా మారిన వైనం**

**ఇరువర్గాల దాడులతో రంగ ప్రవేశం చేసిన పోలీస్, రెవెన్యూ అధికారులు**

**అసలు ఎవరిది ఈ భూమి...రెండు ప్రధాన పార్టీల మధ్య వైరాలు**

**నర్సంపేట/మార్చి 11/ప్రజాజ్యోతి** నాది అంటే నాది అంటున్నారు అసలు ఎవరిది... ఒక ఎక్స్ సర్వీస్ మెన్ కేటాయించిన అసైన్డ్ భూమిని కొనుగోలు చేసే అధికారం ఎవరికి లేదు. అయినా నేను బయాన పెట్టాను అంటూ ఒకరు, నేను కొనుగోలు చేశానంటూ మరొకరు భూమికి వస్తూ పరస్పర దాడులు చేసుకున్న సంఘటన నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో 111 సర్వే నెంబర్ లో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అధికారులు ఎవరు వైపు..... నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్ లో 111 వన్ సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని ఎక్స్ సర్వీస్ మెన్ కు ప్రభుత్వం కేటాయించింది. అయితే గత గత ప్రభుత్వానికి చెందిన ఓ ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకుడు కొనుగోలు చేసేందుకు భయానగా కొంత మొత్తం చెల్లించి దాఫలవారీగా భారీ మొత్తాన్ని ముట్ట చెప్పారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఈ ప్రభుత్వానికి చెందిన కొందరు బడా నాయకులు మేము కొనుగోలు చేశామని కాగితాలు తీసుకొచ్చి ప్లాట్లు చేసేందుకు సర్వం సిద్ధం చేశారు. రాత్రికి రాత్రే పిల్లర్ రంధ్రాలు తీసి ఇల్లు నిర్మించేందుకు ఏర్పాటు చేయడంతో సంబంధించిన గత ప్రభుత్వానికి చెందిన నాయకుడు కొంతమందితో ఆ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నం చేశాడు, దీంతో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ నాయకులు దాన్ని ఛేదించే క్రమంలో పరస్పరం ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. దీంట్లో ఇరువర్గాలకు గాయాలు కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి, నర్సంపేట ఆర్డీవో సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు ప్రయత్నం చేశారు. ఇది వర్గాలు ఎంత చెప్పినా వినకపోవడంతో దీనిని చట్ట పరంగా వెళ్లాలని అధికారులు సూచించారు. కానీ ఎక్స్ సర్వీస్మెన్ కు చెందిన భూమిని అమ్మేందుకు ఎన్వోసీని తేవాల్సి ఉంది, కానీ అలాంటిదేమీ చేయకుండానే ఒకరు కాకపోతే మరొకరు భూమిని కొనుగోలు చేశామంటూ భూమ్మీదికి వచ్చి పరస్పరలు దాడులు చేసుకోవడం, గమనార్హం అసలు ఈ భూమి ఎవరిది ఎవరికి అమ్మేందో ఎవరి కొనుగోలు చేశారు ఎవరు ఫ్లాట్లు చేసి అమ్ముతున్నారు. అనేది ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది, కానీ రాత్రికి రాత్రే కొందరు వ్యక్తులు వారి స్వలాభాల కోసం పిల్లర్ రంధ్రాలు తీస్తూ ఇండ్ల నిర్మాణానికి చేపట్టడంతో ఈ ఘర్షణ వార్త వర్ణాం చోటుచేసుకు ఒటున్నప్పటికీ అధికారులు మాత్రం ఇరు వర్గాలకు నచ్చుజెప్పే ప్రయత్నం చేశారు. అక్రమంగా నిర్మాణాలు చేసే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పలువురు బాటంగానే విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం మాకు ఏమీ తెలవదు అంటూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏదేమైనాప్పటికీ దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఇరువర్గాలకు న్యాయం చేయాల్సి ఉంది. దీని మీద అధికారులు ఏం చేస్తారో వేచి చూడాల్సిందే మరి...

పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తున్నాం ఆర్డీవో ఉమారాణి నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు శివారులో ని ప్రభుత్వ భూమిని గతంలో ఎక్స్ సర్వీస్మెన్ కు కేటాయించింది వాస్తవమే కానీ ఆ భూమి ఆ ఎక్స్ సర్వీస్మెన్ అమ్ముకోవాలంటే నో ఆబ్జెక్షన్ లెటర్ ప్రభుత్వ నుంచి తీసుకురావాల్సి ఉంది కానీ అలాంటిదేమీ చేయకుండానే నేనంటూ నేనంటూ భూమి మీదకు వచ్చి లా అండ్ ఆర్డర్ ను దెబ్బతీస్తున్నారు. ఏదిఏమైనా ప్రజాస్వామ్యంలో పోరాడే హక్కు అందరికీ ఉంటుంది కావున చట్టపరంగా ఎవరు చేయాల్సిన పనులు వారు చేస్తే ఎవరికి ఇబ్బంది లేకుండా సమస్యను జటిలం కాకుండా సమస్యను పరిష్కరించుకోగలుగుతాం కాబట్టి సమన్వయంతో సమస్యను పరిష్కరించేలా అందరూ కృషి చేయాలి.



# ప్రభుత్వ అసైన్డ్ భూముల రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అరికట్టండి

**నిబంధనలను అతిక్రమించి భూ దందాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**అనర్హుల స్వాధీనంలోని ప్రభుత్వ అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ వద్ద ఆందోళన వినతి**



**నర్సంపేట/మార్చి 11/ప్రజాజ్యోతి** ప్రభుత్వ అసైన్డ్ భూములలో భూ దందాలకు పాల్పడుతూ నిబంధనలను అతిక్రమిస్తూ శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్న వ్యక్తుల పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఎంసీపీఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలో అత్యంత విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూములను భూ కబ్జాదారుల నుంచి కాపాడాలని పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలని కోరుతూ స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ఆర్డీవో ఉమాదేవి గారికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం జనాభాపరంగా పెరిగి మునిసిపాలిటీ గా అవతరించిందని కానీ పేదలకు నివసించడానికి నిలువ నీడ లేక వేలాది కుటుంబాలు కిరాయి చెల్లిస్తూ జీవిస్తున్నారని మరోవైపు పేదలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములు రోజురోజుకీ అన్యాక్రాంతం అవుతున్నాయని అధికారాన్ని అండగా చేసుకొని చట్టాలను నిబంధనలను అతిక్రమించి ఏం చేసినా చెల్లుతుందిలే అన్నట్లుగా వ్యవహారిస్తూ ఎలాంటి హక్కులు లేకపోయినా ప్రభుత్వ అసైన్డ్ భూములలో హద్దు రాళ్లు పాతుతూ మధ్యతరగతి ప్రజలను మభ్యపెడుతూ అమ్మకాలకు కొనుగోళ్లకు పాల్పడుతున్నారని ఈ క్రమంలో భూకబ్జా దారులు భూమి తమదంటే తమదంటూ గొడవలు పడుతూ లేనిపోని శాంతిభద్రతల సమస్యలను సృష్టిస్తున్నారని దీంతో చుట్టుపక్కల ప్రజానీకం భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 111, 702, 813, 204 తదితర ప్రభుత్వ అసైన్డ్ భూములు యదేచ్చగా క్రయవిక్రయాలకు పాల్పడుతున్న అధికార యంత్రాంగంకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అసైన్ భూముల రక్షణకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎర్రజెండా ఆధ్వర్యంలో పేదలను సమీకరించి అట్టి భూముల రక్షణకు పేదలకు నిలువ నీడ కల్పించడానికి పూనుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాషూక్ స్థానిక నాయకులు గజవెల్లి జగపతి నకినబోయిన మహేష్ అశోక్ మాలమ్మ జమున కృష్ణ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.